దొడ్డు ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాల్సిందే

మేడ్చల్, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ఇచ్చిన హామీని నేరవేర్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులు పండించిన వరి ధాన్యం క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు హామీ ఇచ్చిన విషయం విధితమే. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు సన్న ధాన్యానికి మాత్రమే క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామని నిర్ణయించింది. ఈ నిర్ణయం పట్ల రైతులు మండిపడుతున్నారు. రెండు రకాల ధాన్యానికి బోనస్ అందించాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం సోమవారం ప్రారంభించగా.. సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వానాకాలం పంటలో 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందన్న అంచనా మేరకు 13 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

ఇది కాంగ్రెస్ మోసం:

డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి

వరి ధాన్యంపై ఇచ్చే బోనస్‌పై రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి ఆరోపించారు. అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాల్సిందేనని, లేదంటే రైతులతో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఎల్బీ స్టేడియంలో నేడు డీఎస్సీ కొలువుల పండుగ

పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): ఎల్బీ స్టేడియంలో బుధవారం డీఎస్సీ- 2024 కొలువుల పండుగ కార్యక్రమానికి 11,000 మంది అభ్యర్థులు, ముఖ్యమంత్రి తదితరులు హాజరవుతుండటంతో స్టేడియం పరిసరాలలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఏఆర్ పెట్రోల్ పంప్ జంక్షన్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే వాహనాలను పంప్ జంక్షన్ నుంచి నాంపల్లి వైపు మళ్లిస్తారు. బషీర్‌బాగ్ నుంచి పెట్రోల్ పంప్ వైపు వచ్చే వాహనాలను బీజేఆర్ విగ్రహం వద్ద అబిడ్స్ వైపు మళ్లిస్తారు. సుజాత స్కూల్ నుంచి ఖాన్ లతీఫ్ ఖాన్ బిల్డింగ్ వైపు వచ్చే వాహనాలను స్కూల్ జంక్షన్ నుంచి నాంపల్లి వైపు మళ్లిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో స్టేడియం పరిసరాలలో ఉండే రూట్లలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందని, వాహనదారులు ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లాలని అదనపు సీపీ సూచించారు.

లండన్ లవ్ స్టోరీ! | ఇద్దరిని కలిపిన గూగుల్ పే

లండన్‌లో పిల్లలను వదిలేసి ఇండియాకు వచ్చిన లేడీ

ట్యాక్సీ డ్రైవర్ ట్రాప్ చేసి, బ్లాక్ మెయిల్ చేశాడంటూ భర్తకు మెసేజ్

గోవా నుంచి వస్తుండగా ఆమనగల్‌లో పట్టుకున్న పోలీసులు

సిటీబ్యూరో, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో ట్యాక్సీ డ్రైవర్ ట్రాప్‌లో పడిన ఓ మహిళ లండన్‌లో భర్తను.. ఇటూ సైబరాబాద్ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించింది. గూగుల్ పేమెంట్ ఆధారంగా సదరు మహిళను ట్రాప్ చేసి.. వారి 17 ఏండ్ల వైవాహిక జీవితంలో ట్యాక్సీ డ్రైవర్ చిచ్చు లేపాడు. ఈ ప్రేమ కథ లండన్ టూ హైదరాబాద్, హైదరాబాద్ టూ లండన్ మధ్య నడిచింది. ఫోన్ పే కలిపిన ఈ లండన్ లవ్ కథ.. వివరాలిలా ఉన్నాయి..

అల్వాల్ ప్రాంతానికి చెందిన భార్యా భర్తలకు 13 ఏండ్ల కుమారుడు, 12 ఏండ్ల కూతురు ఉన్నది. ఉద్యోగం కారణంగా భార్యా పిల్లలను ఇక్కడే ఉంచిన భర్త.. గతేడాది నవంబర్‌లో లండన్ వెళ్లాడు. అతడి భార్యా పిల్లలు, తల్లిదండ్రులను ఇక్కడే ఉంచాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో సదరు మహిళ తల్లి మృతి చెందడంతో అస్థికలు కలిపేందుకు ఒక ట్యాక్సీ మాట్లాడుకొని వెళ్లి, వచ్చింది. ఆ ట్యాక్సీ డ్రైవర్‌కు గూగుల్ పే ద్వారా డబ్బులు చెల్లించింది. ఆమె ఫోన్ నంబర్‌ను సేకరించిన ట్యాక్సీ డ్రైవర్.. నెమ్మదిగా ఆమెను పొగుడుతూ ట్రాప్‌లోకి దింపాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు లండన్‌లో ఉన్న ఆమె భర్తకు సమాచారమిచ్చారు.

హైదరాబాద్ టూ లండన్..

జాగ్రత్త పడ్డ భర్త.. సెప్టెంబర్ 16న భార్యా పిల్లలను లండన్‌కు రప్పించుకున్నాడు. ఇంతలోనే భర్త తల్లి మృతి చెందినట్టు వార్త రావడంతో.. అతడు సెప్టెంబర్ 29న భార్యా పిల్లలను అక్కడే ఉంచి.. హైదరాబాద్‌కు వచ్చాడు. సెప్టెంబర్ 30న పిల్లలు పార్కులో ఆడుకుంటుండగా.. ఇప్పుడే వస్తానంటూ పిల్లలతో చెప్పిన ఆమె ఇండియాకు వచ్చేసింది. గంటలు గడుస్తున్నా.. తల్లి ఇంటికి తిరిగి రాలేదు. అమ్మ కనిపించడం లేదంటూ.. ఇండియాలో ఉన్న తండ్రికి పిల్లలు ఫోన్ చేసి చెప్పారు. వెంటనే ఇండియా నుంచి లండన్‌కు వెళ్లిన భర్త.. భార్య గురించి ఆరా తీయడంతో ఆమె అక్టోబర్ 3న శంషాబాద్‌లోని మధురానగర్‌లో ఉన్నట్లు గుర్తించాడు. ఆమెతో ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించాడు. ఒకసారి ఆమె ఫోన్ కనెక్ట్ అయ్యింది. ఆమె మాట్లాడుతూ.. ఎవరో తనను కిడ్నాప్ చేశారంటూ చెబుతూ.. ఫోన్ కట్ చేసింది. వెంటనే అతడు.. తన భార్యను ఎవరో కిడ్నాప్ చేశారంటూ ఈ మెయిల్ ద్వారా సైబరాబాద్ పోలీసులకు సమాచారమిచ్చాడు. దీంతో శంషాబాద్ ఆర్‌జీఐ ఠాణాలో కేసు నమోదు చేసి.. రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్ పోలీసులు అలర్ట్ అయ్యారు.

తనను కాపాడాలంటూ మెసేజ్..

తనను ట్యాక్సీ డ్రైవర్ ట్రాప్ చేసి గోవాకు తీసుకొచ్చాడని, తనను కాపాడి తన భర్త వద్దకు చేర్చాలంటూ హైదరాబాద్‌లో ఉన్న ఆమె భర్త స్నేహితులతో మాట్లాడి లైవ్ లోకేషన్ షేర్ చేసింది. ఈ ఫోన్ నంబర్‌ను వారు సైబరాబాద్ పోలీసులకు పంపించారు. సోమవారం ఉదయం ఆమనగల్ ప్రాంతంలో ట్యాక్సీ డ్రైవర్‌తో కలిసి ఆమె బస్సులో వస్తుండగా శంషాబాద్ పోలీసులు పట్టుకున్నారు. స్టేషన్‌కు తీసుకెళ్లి ఇద్దరిని విచారించారు.

ట్యాక్సీ డ్రైవర్ ట్రాప్ చేశాడు..

తాను అల్వాల్‌లో ఉన్న సమయంలోనే ట్యాక్సీ డ్రైవర్ ట్రాప్ చేశాడని తెలిపింది. అతడికి చెప్పకుండా లండన్‌కు వెళ్లానన్న కోపంతో ఉన్నాడని, నేను వెంటనే హైదరాబాద్‌కు రాకుంటే (తన అత్త మృతి చెందడంతో అల్వాల్‌కు వచ్చిన భర్తను) తన భర్తను చంపేస్తానంటూ బెదిరించి, బ్లాక్ మెయిల్ చేశాడని పోలీసులతో చెప్పింది. తనను తన భర్త వద్దకు పంపించాలంటూ పోలీసులను కోరింది. ఆమెను సోమవారం రాత్రి లండన్‌కు పంపించారు. ఆ తరువాత ట్యాక్సీ డ్రైవర్‌ను పోలీసులు విచారించారు. 'ఈ నెల 5న నా పుట్టిన రోజు.. ఆమెను ఇక్కడికి రమ్మంటే వచ్చింది.. తాను బ్లాక్ మెయిలింగ్, కిడ్నాప్ చేయలేదు'.. అంటూ పోలీసులకు చెప్పినట్టు సమాచారం. దీంతో ఇదంతా ప్రేమాయణంలో భాగంగానే జరిగినట్లు పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చి.. ట్యాక్సీ డ్రైవర్‌ను కూడా విడిచిపెట్టినట్టు తెలిసింది.

కుటుంబ కలహాలతో ముగ్గురు ఆత్మహత్యాయత్నం

బేగంపేట, అక్టోబర్ 8: కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యకు యత్నించారు. మంగళవారం మహంకాళి పీఎస్ పరిధిలో జరిగిన ఈ ఘటన వివరాలను ఏసీపీ సర్దార్‌సింగ్, ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపారు. నాగోల్‌కు చెందిన నారాయణ, పద్మావతి భార్యాభర్తలు. వీరి కుమారుడు సుజన్. సుజన్ వివాహం భద్రాద్రి- కొత్తగూడెం చెంచుపల్లి ప్రాంతానికి చెందిన కావ్యశ్రీతో గత ఫిబ్రవరి 14న జరిగింది. కొద్ది రోజుల్లోనే ఈ దంపతుల మధ్య గొడవలు మొదలయ్యాయి. దీంతో కోడలు భద్రాద్రి చెంచుపల్లి పీఎస్‌లో భర్త సుజన్‌పై ఫిర్యాదు చేసింది. అక్కడి పోలీసులు వీరిపై 498/ఏ సెక్షన్‌లో కేసు నమోదు చేశారు. కౌన్సెలింగ్ కోసం ఒకసారి పోలీస్‌స్టేషన్‌కు రావాలంటూ అక్కడి పోలీసులు నారాయణ కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. ఈ నెల 5న నారాయణ, పద్మావతి, సుజన్ కలిసి సికింద్రాబాద్‌కు వచ్చి.. ఓ హోటల్‌లో గదిని అద్దెకు తీసుకున్నారు. సోమవారం రాత్రి కోడలుకు ఫోన్ చేసి.. కేసు విత్‌డ్రా చేసుకోవాలని, లేదంటే తాము ఆత్మహత్య చేసుకుంటామని చెప్పారు. మంగళవారం ఉదయం వీరు ఉన్న గది తలుపులు తీయకపోవడంతో హోటల్ సిబ్బంది మాస్టర్ కీ సాయంతో తలుపు తెరిచారు. గదిలో ముగ్గురు అపస్మారక స్థితిలో బెడ్‌పై పడి ఉన్నారు. హోటల్ సిబ్బంది మహంకాళి పోలీసులకు సమాచారమిచ్చారు. ఏసీపీ సర్దార్‌సింగ్, ఇన్‌స్పెక్టర్ పరశురాం.. ఆ ముగ్గురిని చికిత్స నిమిత్తం యశోద ఆస్పత్రికి తరలించారు. పోలీసులు గదిని పరిశీలించగా.. ఆ గదిలో ముగ్గురు డైజోఫాం ట్యాబ్లెట్స్, షుగర్ ఇన్సులిన్‌ను అధిక మోతాదులో తీసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు గుర్తించారు. ప్రస్తుతం గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి విషమంగానే ఉన్నదని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

సుత్తెతో కొట్టి.. భార్యను హత్య చేసిన భర్త

మణికొండ, అక్టోబర్ 8: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ భర్త అతికిరాతకంగా భార్యను హత్య చేశాడు. ఈ ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హైదర్షాకోట్ మాధవీనగర్ కాలనీలో శ్రీనివాస్, కృష్ణవేణి (32) తమ ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. గత కొంత కాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి సైతం ఇద్దరూ గొడవపడి, అనంతరం నిద్రకు ఉపక్రమించారు. తెల్లవారుజాము 4 గంటల సమయంలో కృష్ణవేణి నిద్రిస్తుండగా.. శ్రీనివాస్ సుత్తెతో ఆమెపై దాడి చేశాడు. ఈ దాడిలో కృష్ణవేణి మృతి చెందింది. అనంతరం ఇద్దరు పిల్లలను తీసుకొని శ్రీనివాస్ నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. హత్య గురించి పోలీసులకు చెప్పాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బూతు పదాలతో సీఎంపై వీడియో

రవి శంకర్‌కు బెయిల్.. జమానత్‌లు సమర్పించి విడుదల

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): హైడ్రా బాధితుల పట్ల సీఎం తీరుపై మండిపడుతూ పేదవాడి బాధల గురించి బూతు పదాలతో సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశాడంటూ గంగి రవిశంకర్‌పై సైబర్‌క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడి తరపున న్యాయవాది బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. 12వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రూ. 5 వేల చొప్పున ఇద్దరి పూచీ కత్తులను మంగళవారం కోర్టుకు సమర్పించారు. విడుదల ఉత్తర్వులు కోర్టు జారీ చేయడంతో నిందితుడు జైలు నుంచి విడుదలయ్యాడు.

సైబర్‌నేరగాళ్లు కొట్టేసిన రూ.21.55 లక్షలు

తిరిగి బాధితుల ఖాతాల్లోకి రప్పించిన సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో, అక్టోబర్ 8 (నమస్తేతెలంగాణ): రెండు వేర్వేరు సైబర్ నేరాల్లో బాధితులు పోగొట్టుకున్న రూ. 21,55,331 నగదును సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు తిరిగి ఇప్పించినట్లు డీసీపీ దార కవిత తెలిపారు. మీ పేరుతో వచ్చిన పార్శిల్‌లో డ్రగ్స్ సరఫరా అవుతున్నాయని, మేం ట్రాయ్, సీబీఐ అధికారులమంటూ 67 ఏండ్ల వృద్ధుడికి ఫోన్ చేసి, అతడి వద్ద నుంచి సైబర్‌నేరగాళ్లు రూ. 8,05,331 నగదును వివిధ ఖాతాల్లోకి బదిలీ చేయించుకున్నారు. అలాగే మరో ఘటనలో.. ట్రేడింగ్‌లో మంచి లాభాలిప్పిస్తామంటూ నమ్మించి మరో బాధితుడి వద్ద నుంచి రూ.13.5 లక్షలు కాజేశారు. ఈ రెండు ఘటనలపై వేర్వేరుగా కేసులు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్లు మధుసూదన్‌రావు, ఎస్.నరేశ్ బృందాలు దర్యాప్తు చేపట్టాయి. నిందితుల బ్యాంకు ఖాతాలను గుర్తించి.. తొలుత వాటిని ఫ్రీజ్ చేశారు. నాంపల్లి 12వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాలతో రూ. 21,55,331 నగదును బాధితుల ఖాతాల్లోకి తిరిగి బదిలీ చేయించినట్లు డీసీపీ తెలిపారు.

గోపన్‌పల్లిలో జంతు సంరక్షణ కేంద్రం

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

సిటీబ్యూరో, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ పరిధిలో వీధి కుక్కల బెడదను నియంత్రించడం, కుక్క కాటు ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ పటిష్ట చర్యలు చేపడుతున్నది. యానిమల్ వెల్ఫేర్ బోర్డు మార్గదర్శకాలను అనుసరించి నూతనంగా జంతు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నది. ప్రస్తుతం జంతు సంరక్షణ కేంద్రాలు ఫతుల్లాగూడ, చుడీబజార్, పటేల్ నగర్, కేపీహెచ్‌బీ, మహదేవ్‌పూర్‌లో ఉండగా.. అదనంగా కాటేదాన్, గోపన్‌పల్లిలో జంతు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. శేరిలింగంపల్లి మండలంలోని గోపన్‌పల్లి రెవెన్యూ గ్రామ సర్వే నంబర్ 34లో 4350 చదరపు గజాల స్థలంలో జంతు సంరక్షణ కేంద్రంతో పాటు పశువుల దవాఖాన ఏర్పాటుకు సీఎస్ఆర్ పద్ధతిలో రాంకీ ఫౌండేషన్ సొంత నిధులతో చేపట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ పనులకు ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. 25 ఏండ్ల పాటు లీజులో ఆల్ ఫర్ యానిమల్స్ ఫౌండేషన్‌తో కలిసి రాంకీ సేవలందించనున్నది. జంతు సంరక్షణ కేంద్రంలో వైద్య సౌకర్యాలు, రక్తపరీక్షలు, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, 2డీ ఎకో, లాపరోస్కోపీతో పాటు ఆపరేషన్ థియేటర్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు.

దేవతలకు మొక్కి దొంగతనాలకు వెళ్లి!

ధార్ గ్యాంగ్ అరెస్ట్

సిటీబ్యూరో, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): దేవతలారా.. మేము చేస్తున్న దొంగతనాల్లో బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదు, విలువైన వస్తువులు దొరకాలి.. అంటూ తమ దేవతలకు మొక్కుకొని ఈ ముఠాలు దొంగతనానికి బయలుదేరుతాయి. భారీ సొత్తు దొరికితే మొక్కులు తీర్చుకుంటారు. ఇలా మధ్యప్రదేశ్‌కు చెందిన ధార్ గ్యాంగ్ తమ స్టయిల్‌లో దొంగతనాలకు పాల్పడుతూ సైబరాబాద్ పోలీసులకు చిక్కింది. ఈ అంతర్రాష్ట్ర ముఠాలకు సంబంధించిన వివరాలను మంగళవారం మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీలు శ్రీనివాస్, నర్సింహా వెల్లడించారు. మధ్యప్రదేశ్ ధార్ జిల్లాకు చెందిన కరన్ మనోహర్ బాబర్, ప్యార్ సింగ్ బావుల, ధేబ్రా బావుల పాత నేరస్థులు. ఈ ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే, కడక్ సింగ్, ఠాకూర్ ఇద్య, కుమన్ ఇద్యను పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక్కో ముఠాలో ఆరుగురు సభ్యులుంటారు. ముగ్గురిని అరెస్ట్ చేయగా.. ఆయా ముఠాలోని మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఈ ముఠాలు దొంగిలించిన సొత్తును కొంటున్న రిసీవర్లు రోహిత్ సోని, గౌరవ్ కూడా పరారీలోనే ఉన్నారు.

36 కేసులను ఛేదించిన పోలీసులు

ఈ ముఠాల్లోని నేరగాళ్లందరూ పాత నేరస్థులే. వీరిపై తెలంగాణతో పాటు ఆయా రాష్ట్రాలలో కేసులు ఉన్నాయి. దొంగతనాలకు వెళ్లడానికి ముందు తమ కుల దేవతలను మొక్కి.. నేరాల బాటపడుతారు. పగటి పూట రెక్కీ నిర్వహించి, తాళాలు వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని అర్ధరాత్రి తరువాతే నేరాలు చేస్తారు. ఆశించిన మేరకు సొత్తు దొరకగానే స్వగ్రామానికి వెళ్లిపోతారు. పారిపోయేందుకు కనిపించిన బైక్‌లను ఎత్తుకెళ్తారు. ఈ ముఠా 2020 నుంచి 2024 వరకు ట్రై పోలీస్ కమిషనరేట్లు, చుట్టుపక్కల జిల్లాల్లో 36 దొంగతనాలు చేసినట్టు పోలీసులు వెల్లడించారు. రెండు ముఠాల నుంచి ఆరుగురిని అరెస్ట్ చేసి, సొత్తు రికవరీ చేశారు.

యూకో బ్యాంక్ (యూకో బ్యాంక్ Honours Your Trust) — M.G. రోడ్, సికింద్రాబాద్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, CTO BSNL కాంపౌండ్, సికింద్రాబాద్ (టి.ఎస్)-500003.
టెలిఫోన్: (040) 27707349, 27701213, ఇమెయిల్: secund@ucobank.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద బ్యాంకుకు చార్జ్ చేయబడిన స్థిరాస్తుల యొక్క అమ్మకం.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద బ్యాంకు యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసును జారీ చేశారు మరియు ఆ తర్వాత SARFA ESI చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన ఆస్తులను లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారు. అధీకృత అధికారి హోదాలో దిగువ సంతకందారు ప్రజల నుండి బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ హామీదారుల ఆస్తులను విక్రయించుటకు నిర్ణయించారు.

రుణగ్రహీత/ హామీదారు పేరు, చిరునామా: రుణగ్రహీత: మెసర్స్ ప్లాంట ఆగ్రో సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్లు: 1. శ్రీ ఎమ్.ధరనీధర్ రెడ్డి, తండ్రి ఎమ్.చిన్నారెడ్డి, 2. శ్రీ టి.యోగాంజనేయ రెడ్డి తండ్రి టి.అంజన్ రెడ్డి, **హామీదారులు:** 1. శ్రీ ఎం.ధరనీధర్ రెడ్డి తండ్రి ఎం.చిన్నారెడ్డి, 5-9-22/4/సి/1, ఆదర్శ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500063. 2. శ్రీ టి.యోగాంజనేయ రెడ్డి తండ్రి టి.అంజన్ రెడ్డి, 6-5-189/ఎ, కాటెదాన్, బబుల్ రెడ్డి నగర్, రాజేంద్రనగర్, రంగారెడ్డి, తెలంగాణ-500077.

బకాయి మొత్తం: 30-09-2024 నాటికి **రూ. 1,33,70,708.71 (ఒక కోటి ముప్పై మూడు లక్షల డెబ్బై వేల ఏడు వందల ఎనిమిది రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) ప్లస్** 30-09-2024 వరకు వడ్డీ ప్లస్ తదుపరి వడ్డీ మరియు అనుషంగిక చార్జీలతో. గమనిక: 28-02-2022 నాటికి **రూ. 98,75,420.71 (తొంబై ఎనిమిది లక్షల డెబ్బై ఐదు వేల నాలుగు వందల ఇరవై రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) ప్లస్** 28-02-2022 వరకు వడ్డీ కొరకు 07.06.2022న SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీస్ జారీచేయబడినది.

ఆస్తి వివరణ: కడప జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, చిన్నమచుపల్లి గ్రామంలోని సర్వే నెం.427లో ఎక.0.55 సెంట్లు లేదా 0.222 హెక్టార్లు లేదా 2662 చ.గజాలు విస్తీర్ణపు ఖాళీ భూమి యావత్తు, సరిహద్దులు: తూర్పు: మేల్ ధరనీధర్ రెడ్డికి చెందిన భూమి, పడమర: ధరనీధర్ రెడ్డికి చెందిన భూమి, ఉత్తరం: సత్యపాల్ రెడ్డి యొక్క మిగిలిన భూమి, దక్షిణం: ఇతరులకు చెందిన భూమి.
ఈ ఆస్తి యజమాని: శ్రీ మేల్ ధరనీధర్ రెడ్డి తండ్రి ఎం.చిన్నారెడ్డి, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, కడప రూరల్‌లో రిజిస్టర్ అయిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2770/2015, తేది: 11.06.2015 ప్రకారం.

రిజర్వు ధర: రూ. 172.65 లక్షలు, బయానా: రూ. 17.27 లక్షలు, బిడ్ పెంపుదల: రూ. 1.00 లక్ష

బయానా డిపాజిట్ (EMD) దాఖలుకు ఆఖరి తేది: 12-11-2024 సా. 5.00 గం. వరకు.

ఆస్తి తనిఖీ తేది: 05-11-2024 ఉ. 11.00 గం. నుండి మ. 1.00 గం. వరకు

వేలం తేది & సమయం: 13-11-2024 ఉ. 11.00 గం. నుండి సా. 5.00 గం. మధ్య 10 నిమిషాల ఆటో పొడింగింపులతో

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్ పోర్టల్: I) https://ebkray.in/, II) https://ucobank.co.in దర్శించండి. కాగోరు బిడ్డర్లు సంప్రదించండి: శ్రీ డి.ఓబులేశ్, సీనియర్ మేనేజర్, కడప బ్రాంచి, మొబైల్ నెం.8008563343 మరియు శ్రీ బి.ప్రభు ప్రేమ్ కుమార్, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం.8688259895.

నియమనిబంధనల వివరాలు: 1) అమ్మకం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని నియమనిబంధనలకు లోబడి ఉంటుంది. అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనలు దిగువ వెబ్‌సైట్స్/ వెబ్‌పోర్టల్: I) https://ebkray.in/, II) **https://ucobank.co.in** లో లభించును/ ప్రచురించబడును. అమ్మకం తేది 13.11.2024న ఉ.11.00 గం.నుండి సా.5.00 గం.వరకు పైన తెలిపిన వెబ్‌సైట్స్‌లో ఏర్పాటుచేయబడిన ఇ-వేలం ప్లాట్‌ఫాం ద్వారా దిగువ సంతకందారుచే నిర్వహించబడును. **2)** ఆస్తులు ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన విక్రయించబడును. **3)** బ్యాంకుకు గెలుపొందిన బిడ్డరు ద్వారా అమ్మకం ప్రతిఫలం చెల్లింపు ఆదాయ పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1ఎ క్రింద టిడిఎస్‌కు లోబడి ఉంటుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% డిపాజిట్ సమయంలో మాత్రమే గెలుపొందిన బిడ్డరు టిడిఎస్ చెల్లించాలి. **4)** పైన తెలిపిన షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారి ఉత్తమ సమాచారం మేరకు తెలుపబడినవి, కాని ఈ ప్రకటనలో ఏదేని తప్పు, పొరపాటు మరియు లోపానికి అధీకృత అధికారి జవాబుదారి కాదు. **5)** SARFAESI చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 దాని క్రింద రూపొందించబడిన మరియు పైన తెలిపిన నిబంధనలలో తెలిపిన నిబంధనలు/ రూల్స్/ ప్రావిజన్లకు లోబడి అమ్మకం ఉంటుంది. **6)** ప్రతినిధిని నియమించుటకు మరియు సెల్ఫ్-బిడ్ వేయుటకు మరియు వేలంలో పాల్గొనుటకు బ్యాంకుకు అవకాశం ఉంటుంది.

తేది: 08-10-2024, ప్రదేశం: సికింద్రాబాద్ — **సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్**

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ (4928)
డి.నెం. 6-3-1086, 1వ అంతస్తు, విస్టా గ్రాండ్ టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ-500 082, టెలి.నెం. 040-23436914/965,
ఇ-మెయిల్: cb4928@canarabank.com

చరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500 082 ద్వారా వేలం నిమిత్తం దిగువ తెలిపిన చరాస్తులను కొనుగోలు చేయుటకు ప్రజల నుండి ఆఫర్లు కోరబడుచున్నవి:

M/s. మురుగన్ హాస్పిటల్స్, 6-3-540/9, 6-3-540/9A, 6-3-540/10, 6-3-540/2, 540/3, 540/4, 540/8/1, 540/6, 540/5, 540/8, 540/7, పంజాగుట్ట, సోమాజిగూడ, హైదరాబాద్-500 082, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని పార్టనర్లు మరియు హామీదారులు: **a) మేనేజింగ్ పార్టనర్: శ్రీ అలూరి బాలచందర్, b) శ్రీమతి పొట్టాబత్తిని తులసి, c) గుడుగుంట్ల అరుణ, d) పొట్టాబత్తిని బాలరత్నం** నుండి కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజిగూడ, హైదరాబాద్‌కు బకాయి **రూ. 11,30,16,963.46** (30-09-2024 నాటికి కాంట్రాక్చువల్ బకాయిలు) ప్లస్ 01.10.2024 నుండి భవిష్యత్ వడ్డీ, చార్జీలు, వ్యయాలు మరియు ఖర్చులను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన, ఫాలోఅప్ కొరకు కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజిగూడ, హైదరాబాద్ యొక్క భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన చరాస్తులు **''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా'', ''ఏది ఉంటే అది'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన **25-10-2024**న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీ